07-05-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రి నుండి కరెంట్ ను తీసుకోవాలంటే సేవలో నిమగ్నమై ఉండండి, ఏ పిల్లలైతే సర్వస్వాన్ని త్యజించి తండ్రి సేవలో ఉంటారో, వారే ప్రియమనిపిస్తారు, తండ్రి హృదయాన్ని అధిరోహిస్తారు"

ప్రశ్న:- పిల్లలకు స్థిరమైన సంతోషము ఎందుకు ఉండదు, దానికి ముఖ్యమైన కారణమేమిటి?

జవాబు:- స్మృతి చేసే సమయంలో బుద్ధి భ్రమిస్తుంది, స్థిరమైన బుద్ధి లేని కారణంగా సంతోషము ఉండదు. మాయా తుఫానులు దీపాలను హైరానా పరుస్తాయి. ఎప్పటివరకైతే కర్మలు అకర్మలుగా అవ్వవో, అప్పటివరకూ సంతోషము స్థిరంగా ఉండదు, అందుకే పిల్లలు ఈ కృషినే చేయాలి.

ఓం శాంతి. ఓం శాంతి అని అన్నప్పుడు ఎంతో ఉల్లాసముగా - ఆత్మనైన నేను శాంతి స్వరూపమును అని అంటారు. దీని అర్థం ఎంత సహజముగా ఉంది. తండ్రి కూడా ఓం శాంతి అని అంటారు. అలాగే దాదా కూడా ఓం శాంతి అని అంటారు. వారు - నేను పరమాత్మను అని అంటారు. మీరు - నేను ఆత్మను అని అంటారు. మీరందరూ సితారలు. సితారలందరి తండ్రి కూడా కావాలి కదా. సూర్యుడు, చంద్రుడు మరియు అదృష్ట సితారలు అని గానం చేయబడుతుంది. పిల్లలైన మీరు మోస్ట్ లక్కీ సితారలు. అందులోనూ నంబరువారుగా ఉన్నారు. రాత్రివేళ చంద్రుడు వచ్చినప్పుడు సితారలు కొన్ని డిమ్ గా ఉంటాయి, కొన్ని ఎంతో ప్రకాశవంతంగా ఉంటాయి. కొన్ని చంద్రుని ఎదురుగా ఉంటాయి. సితారలు కదా. మీరు కూడా జ్ఞాన సితారలు. భృకుటి మధ్యలో అద్భుతమైన సితార మెరుస్తూ ఉంటుంది. తండ్రి అంటారు, ఈ సితారలు (ఆత్మలు) చాలా అద్భుతమైనవి. ఒకటేమిటంటే ఇది ఎంతో చిన్నని బిందువు, దీని గురించి ఎవ్వరికీ తెలియదు. ఆత్మయే శరీరము ద్వారా పాత్రను అభినయిస్తుంది. ఇది చాలా అద్భుతము. కావున పిల్లలైన మీలో కూడా నంబరువారుగా ఉన్నారు. ఒక్కొక్కరు ఒక్కోలా ఉన్నారు. ఏ సితారలైతే బాగా మెరుస్తూ ఉంటారో, తండ్రి వారిని తలుచుకుంటూ ఉంటారు. ఎవరైతే చాలా సేవను చేస్తారో, వారికి కరెంట్ లభిస్తూ ఉంటుంది. మీ బ్యాటరీ నిండుతూ ఉంటుంది. తమోప్రధానుల నుండి సతోప్రధానులుగా అయ్యేందుకు నంబరువారు పురుషార్థానుసారంగా సెర్చ్ లైట్ లభిస్తుంది. తండ్రి అంటారు, ఎవరైతే నా కోసం సర్వస్వాన్ని త్యజించి సేవలో నిమగ్నమై ఉంటారో, వారు చాలా ప్రియమనిపిస్తారు, వారు హృదయంపైకి కూడా ఎక్కుతారు. తండ్రి హృదయాన్ని తీసుకునేవారు కదా. దిల్వాలా మందిరం కూడా ఉంది కదా. అది దిల్వాలా లేక దిల్ ను (హృదయమును) తీసుకునేవారి మందిరము. వారు ఎవరి హృదయాన్ని తీసుకుంటారు? మీరు చూసారు కదా. ప్రజాపిత బ్రహ్మ కూర్చొని ఉన్నారు కదా. తప్పకుండా వారిలో శివబాబా ప్రవేశించి ఉన్నారు. అంతేకాక మీరు ఆ మందిరములో ఇది కూడా చూస్తారు - పైన స్వర్గ స్థాపన కూడా ఉంది, కింద పిల్లలు తపస్యలో కూర్చున్నారు. ఈ మందిరము చిన్న మోడల్ రూపములో తయారుచేయబడి ఉంది. కావున ఎవరైతే చాలా మంచి సేవను చేస్తారో, వారు చాలా సహాయకులుగా ఉంటారు. మహారథులు, గుర్రపు స్వారీవారు, పాదచారులు ఉన్నారు కదా. ఈ స్మృతి చిహ్నమైన మందిరము చాలా ఏక్యురేట్ గా తయారుచేయబడి ఉంది. ఇది మా స్మృతి చిహ్నమేనని మీరు అంటారు. ఇప్పుడు మీకు ప్రకాశము లభించింది, ఇంకెవ్వరికీ కూడా జ్ఞానమనే మూడవ నేత్రం లేదు. భక్తి మార్గములోనైతే మనుష్యులకేది వినిపిస్తే దానిని వారు సత్యం, సత్యం అని అంటూ ఉంటారు. వాస్తవానికి అది అసత్యమే, కానీ వారు దానిని సత్యంగా భావిస్తారు. ఇప్పుడు తండ్రి, ఎవరైతే సత్యమో, వారు కూర్చొని మీకు సత్యం వినిపిస్తారు, దానితో మీరు విశ్వాధిపతులుగా అవుతారు. తండ్రి అయితే ఎటువంటి కష్టమునూ ఇవ్వరు. మొత్తం వృక్షమంతటి రహస్యమూ మీ బుద్ధిలో కూర్చుంది. మీకు అర్థం చేయించడం ఎంతో సహజంగా అర్థం చేయిస్తారు, కానీ సమయం ఎందుకు పడుతుంది? జ్ఞానాన్ని లేక వారసత్వాన్ని తీసుకోవడంలో సమయమేమీ పట్టదు. పవిత్రముగా అవ్వడంలోనే సమయం పడుతుంది. ముఖ్యమైనది స్మృతియాత్ర. ఇక్కడకు మీరు వచ్చినప్పుడు ఇక్కడ మీకు స్మృతియాత్ర పట్ల అటెన్షన్ ఎక్కువ ఉంటుంది. ఇంటికి వెళ్ళిన తర్వాత అంత ఉండదు. ఇక్కడ అందరూ నంబరువారుగా ఉన్నారు. కొందరైతే ఇక్కడ కూర్చొని ఉన్నప్పుడు, వారి బుద్ధిలో - మేము పిల్లలము, వారు తండ్రి అన్న నషాయే ఉంటుంది. అనంతమైన తండ్రి మరియు పిల్లలమైన మనమూ కూర్చున్నాము. తండ్రి ఈ శరీరములోకి వచ్చి ఉన్నారని, దివ్యదృష్టిని ఇస్తున్నారని, సేవ చేస్తున్నారని పిల్లలైన మీకు తెలుసు. కావున వారొక్కరినే స్మృతి చేయాలి. ఇంకెటువైపుకూ బుద్ధి వెళ్ళకూడదు. ఎవరి బుద్ధి బయట భ్రమిస్తుంది, ఎవరెవరు ఏమేమి చేస్తున్నారు, ఎవరికి కునికిపాట్లు వస్తున్నాయి, ఈ రిపోర్టు అంతా సందేశీ ఇవ్వగలరు.

ఏ సితారలైతే మంచి సేవాధారులుగా ఉన్నారో, వారినే చూస్తూ ఉంటాను. తండ్రికి ప్రేమ ఉంది కదా. స్థాపనలో సహాయం

చేస్తారు. అచ్చంగా కల్పక్రితము లాగానే ఈ రాజధాని స్థాపన అవుతుంది, ఇలా అనేక సార్లు జరిగింది. డ్రామా చక్రము ఈ విధంగా తిరుగుతూనే ఉంటుంది. ఇందులో చింత యొక్క విషయం కూడా ఏదీ ఉండదు. బాబాతో పాటు ఉన్నారు కదా. కావున సాంగత్యపు రంగు అంటుతుంది. చింత తగ్గిపోతూ ఉంటుంది. ఇది డ్రామాగా రచింపబడి ఉంది. తండ్రి పిల్లల కొరకు స్వర్గ రాజధానిని తీసుకువచ్చారు. వారు కేవలం ఒకటే అంటారు - మధురాతి మధురమైన పిల్లలూ, పతితము నుండి పావనముగా అయ్యేందుకు తండ్రిని స్మృతి చేయండి. ఇప్పుడు ఇక మధురమైన ఇంటికి వెళ్ళాలి, దాని కొరకే మీరు భక్తి మార్గములో కష్టపడతారు. కానీ, ఒక్కరు కూడా అలా వెళ్ళలేరు. ఇప్పుడు తండ్రిని స్మృతి చేయండి మరియు స్వదర్శన చక్రాన్ని తిప్పుతూ ఉండండి. అల్ఫ్ (భగవంతుడు) మరియు బే (రాజ్యాధికారము). తండ్రిని స్మృతి చేయండి మరియు 84 జన్మల చక్రాన్ని తిప్పండి. ఆత్మకు 84 జన్మల చక్రము యొక్క జ్ఞానం లభించింది. రచయిత మరియు రచనల ఆదిమధ్యాంతాల గురించి ఎవ్వరికీ తెలియదు. మీకు తెలుసు, అది కూడా నంబరువారు పురుషార్థానుసారంగా. ఉదయాన్నే లేచి మీరు బుద్ధిలో ఇదే ఉంచుకోండి - ఇప్పుడు నేను 84 జన్మల చక్రాన్ని పూర్తి చేసాను, ఇక తిరిగి వెళ్ళాలి. అందుకే ఇప్పుడు తండ్రిని స్మృతి చేయాలి, తద్వారా మీరు చక్రవర్తులుగా అవుతారు. ఇదైతే సహజం కదా. కానీ మాయ మిమ్మల్ని మరిపింపజేస్తుంది. మాయ తుఫానులు ఉన్నాయి కదా, అవి దీపాలను హైరానా పరుస్తాయి. మాయ చాలా శక్తివంతమైనది, దానిలో ఎంతటి శక్తి ఉందంటే, అది పిల్లలను మరిపింపజేస్తుంది. ఆ సంతోషము స్థిరంగా ఉండదు. మీరు తండ్రిని స్మృతి చేయడానికి కూర్చుంటారు, కూర్చుని-కూర్చుని బుద్ధి ఇతర వైపులకు వెళ్ళిపోతుంది. ఇవన్నీ గుప్తమైన విషయాలు. ఎంతగా ప్రయత్నించినా కానీ స్మృతి చేయలేకపోతారు. కొందరి బుద్ధి భ్రమించి-భ్రమించి స్థిరమైపోతుంది, మరికొందరు వెంటనే స్థిరమైపోతారు, మరికొందరు, వారి వెనుక ఎంత కష్టపడినా కానీ వారి బుద్ధిలో నిలువదు. దీనిని మాయ యుద్ధము అని అంటారు. కర్మలను అకర్మలుగా తయారుచేసుకోవడానికి ఎంతగా కష్టపడవలసి ఉంటుంది. అక్కడైతే రావణరాజ్యమే లేదు కావున కర్మలు వికర్మలుగా అవ్వవు. తప్పుడు కర్మలు చేయించడానికి అక్కడ అసలు మాయే ఉండదు. ఇది రాముడు మరియు రావణుడి ఆట. అర్ధకల్పం రామరాజ్యము, అర్ధకల్పం రావణరాజ్యము. పగలు మరియు రాత్రి. సంగమయుగములో కేవలం బ్రాహ్మణులే ఉంటారు. ఇక రాత్రి పూర్తయి పగలు ప్రారంభమవ్వనున్నదని ఇప్పుడు బ్రాహ్మణులైన మీరు అర్థం చేసుకుంటారు. ఆ శూద్రవర్ణము వారు ఏమైనా అర్థం చేసుకుంటారా.

మనుష్యులైతే ఎంతో శబ్దం చేస్తూ భక్తి మొదలైనవాటి గీతాలను గానం చేస్తారు. మీరైతే శబ్దం నుండి అతీతముగా వెళ్ళాలి. మీరైతే మీ తండ్రి స్మృతిలోనే ఆనందముగా నిమగ్నమై ఉంటారు. ఆత్మకు జ్ఞానమనే మూడవ నేత్రము లభించింది. ఇప్పుడు ఇక తండ్రిని స్మృతి చేయాలి అని ఆత్మ భావిస్తుంది. భక్తి మార్గములో శివబాబా, శివబాబా అనైతే అంటూ వచ్చారు. శివుని మందిరములో శివుడిని బాబా అని తప్పకుండా అంటారు, కానీ జ్ఞానమేమీ లేదు. ఇప్పుడు మీకు జ్ఞానం లభించింది. వారు శివబాబా, ఇది వారి చిత్రము. కానీ భక్తులైతే వారిని లింగముగానే భావిస్తారు. ఇప్పుడు మీకైతే జ్ఞానం లభించింది. వారు వెళ్ళి లింగముపై అభిషేకము చేస్తారు. వాస్తవానికి తండ్రి అయితే నిరాకారుడు. నిరాకారునిపై అభిషేకము చేస్తే, వారేమి చేస్తారు! వారు కనీసం సాకారుడై ఉంటే స్వీకరించేవారు. నిరాకారునిపై పాలు మొదలైనవాటితో అభిషేకం చేస్తే వారేమి చేస్తారు! తండ్రి అంటారు, మీరు పాలు మొదలైనవేవైతే అభిషేకం చేస్తారో, వాటిని మీరే త్రాగుతారు, భోగ్ మొదలైనవి కూడా మీరే తింటారు. ఇక్కడైతే నేను సమ్ముఖముగా ఉన్నాను కదా. ఇంతకుముందు ఇండైరెక్టుగా చేసేవారు, ఇప్పుడైతే డైరెక్టుగా చేస్తున్నారు. బాబా కిందకు వచ్చి పాత్రను అభినయిస్తారు, సెర్చ్ లైట్ ను ఇస్తున్నారు. మధుబన్ కు, బాబా వద్దకు తప్పకుండా వెళ్ళాలి, అక్కడ మా బ్యాటరీ బాగా ఛార్జ్ అవుతుంది అని పిల్లలు భావిస్తారు. ఇంట్లోనైతే వ్యాపార-వ్యవహారాలు మొదలైనవాటిలో అంతా అశాంతియే అశాంతి ఉంటుంది. ఈ సమయములో మొత్తం విశ్వమంతటిలోనూ అశాంతి ఉంది. ఇప్పుడు మనము యోగబలముతో శాంతిని స్థాపన చేస్తున్నాము అని మీకు తెలుసు. ఇకపోతే రాజ్యమైతే చదువు ద్వారా లభిస్తుంది. కల్పపూర్వము కూడా మీరు ఇది విన్నారు, ఇప్పుడు కూడా వింటున్నారు. ఏ పాత్ర అయితే జరుగుతుందో, అది మళ్ళీ జరుగుతుంది. తండ్రి అంటారు, ఎంతమంది పిల్లలు ఆశ్చర్యవంతులై పారిపోయారు. ప్రియుడినైన నన్ను ఎంతో స్మృతి చేసేవారు, ఇప్పుడు నేను వస్తే నన్ను వదిలేసి వెళ్ళిపోతారు. మాయ ఎలా చెంపదెబ్బ వేస్తుందో చూడండి. బాబా అనుభవజ్ఞులు కదా! బాబాకు తమ చరిత్ర అంతా గుర్తుంది. చిన్నప్పుడు తలపై టోపీతో, వట్టి కాళ్ళతో పరిగెత్తేవారు... ముసల్మానులు కూడా ఎంతో ప్రేమించేవారు, ఎంతో పాలన చేసేవారు. మాస్టర్ గారి బిడ్డ వచ్చాడంటే, గురువు బిడ్డ వచ్చినట్లుగా భావించేవారు. సజ్జలతో చేసిన రొట్టెలు తినిపించేవారు. ఇక్కడ కూడా బాబా 15 రోజులు సజ్జలతో చేసిన రొట్టెలు మరియు మజ్జిగ తీసుకునే ప్రోగ్రాం ఇచ్చారు. అప్పుడు ఇంకేదీ తయారయ్యేది కాదు. అనారోగ్యంతో ఉన్నవారు మొదలైనవారందరికీ కూడా ఇదే తయారయ్యేది. అప్పుడు ఎవ్వరికీ ఏమీ అవ్వలేదు, ఇంకా రోగగ్రస్థులుగా ఉన్న పిల్లలు ఆరోగ్యవంతులుగా

అయిపోయారు. అభిరుచి సమాప్తమైందా, లేదా అని పరిశీలించేవారు! ఇది కావాలి, ఇది వద్దు అని అంటారా అని చూసారు. కోరిక ఉండటమంటే రోడ్లు ఊడ్చేవారు అని అంటారు. ఇక్కడైతే తండ్రి అంటారు, అడగడం కన్నా మరణించడం మేలు. పిల్లలకు ఏమివ్వాలి అన్నది తండ్రికే తెలుసు. ఏదైతే ఇవ్వాలో అది వారు స్వయమే ఇస్తారు. ఇదంతా డ్రామాగా రచింపబడి ఉంది.

ఎవరైతే తండ్రిని తండ్రిగానూ భావిస్తున్నారో మరియు కొడుకుగానూ భావిస్తున్నారో వారు చేతులెత్తండని తండ్రి అడిగారు కదా. అప్పుడు అందరూ చేతులెత్తారు. చేతులైతే వెంటనే ఎత్తేస్తారు. లక్ష్మీ-నారాయణులుగా ఎవరు అవుతారు అని అడిగినప్పుడు కూడా వెంటనే చేతులెత్తుతారు. ఈ పారలౌకిక బిడ్డను కూడా తప్పకుండా వారితో కలుపుతారు, ఈ బిడ్డ అయితే మాతా-పితలకు ఎంతో సేవ చేస్తారు. 21 జన్మల వారసత్వాన్ని ఇస్తారు. తండ్రి ఎప్పుడైతే వానప్రస్థములోకి వెళ్తారో అప్పుడు తండ్రిని సంభాళించడం పిల్లల బాధ్యత. వారు ఆ సమయములో సన్యాసుల వలె అవుతారు. వీరి లౌకిక తండ్రి వానప్రస్థావస్థకు చేరుకున్నప్పుడు, నేను వెళ్ళి బెనారస్ లో సత్సంగం చేస్తాను, నన్ను అక్కడకు తీసుకువెళ్ళు అని అన్నారు (హిస్టరీని వినిపించండి). మీరు బ్రాహ్మణులు, ప్రజాపిత బ్రహ్మాకుమార-కుమారీలు. ప్రజాపిత బ్రహ్మా గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్. వీరు మనుష్య సృష్టిలోని మొట్టమొదటి ఆకు. వీరిని జ్ఞానసాగరుడు అని అనరు. అలాగే బ్రహ్మా, విష్ణు, శంకరులు కూడా జ్ఞానసాగరులు కారు. శివబాబా, వారు అనంతమైన తండ్రి, కావున వారి నుండి వారసత్వం లభించాలి కదా. ఆ నిరాకారుడైన పరమపిత పరమాత్మ ఎప్పుడు వచ్చారు, ఎలా వచ్చారు, వారి జయంతిని జరుపుతారు, కానీ ఈ విషయాలు ఎవ్వరికీ తెలియవు. వారైతే గర్భంలోకి రారు. నేను వీరిలోకి ప్రవేశిస్తాను, వీరి అనేక జన్మల అంతిమంలో వానప్రస్థావస్థలో ప్రవేశిస్తాను అని అర్థం చేయిస్తారు. మనుష్యులు ఎప్పుడైతే సన్యాసం తీసుకుంటారో అప్పుడు వారిది వానప్రస్థావస్థగా పిలువబడుతుంది. ఇప్పుడు తండ్రి మీతో అంటున్నారు - పిల్లలూ, మీరు పూర్తిగా 84 జన్మలు తీసుకున్నారు, ఇది అనేక జన్మల అంతిమ జన్మ. లెక్క అయితే మీకు తెలుసు కదా. కావున నేను వీరిలోకి ప్రవేశిస్తాను. నేను వచ్చి ఎక్కడ కూర్చుంటాను? వీరి ఆత్మ ఎక్కడైతే కూర్చుందో, వారి పక్కన వచ్చి కూర్చుంటాను. గురువులు తమ శిష్యుడిని తమ గద్దెపై పక్కన కూర్చోబెట్టుకుంటారు కదా. అలాగే వీరి స్థానమూ ఇక్కడే ఉంది, నా స్థానమూ ఇక్కడే ఉంది. ఓ ఆత్మల్లారా, నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే పాపాలు వినాశనమవుతాయి అని చెప్తాను. మనుష్యుల నుండి దేవతలుగా అవ్వాలి కదా. ఇది రాజయోగము. కొత్త ప్రపంచము కోసం తప్పకుండా రాజయోగము కావాలి. తండ్రి అంటారు, నేను ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము యొక్క పునాదిని వేసేందుకు వచ్చాను. గురువులు అనేకం ఉన్నారు, సద్గురువు ఒక్కరే, వారే సత్యము, మిగిలినవారంతా అసత్యమైనవారు.

ఒకటేమో రుద్రమాల, మరొకటి విష్ణువు యొక్క వైజయంతీ మాల అని మీకు తెలుసు. దాని కొరకే మీరు పురుషార్థం చేస్తారు. తండ్రిని స్మృతి చేసినట్లయితే మాలలోని మణులుగా అవుతారు. ఆ మాలను మీరు భక్తి మార్గములో స్మరిస్తారు, కానీ ఆ మాల ఎవరిది అన్నది మీకు తెలియదు. పైన పుష్పం ఎవరు, ఆ తరువాత మేరువు ఏమిటి, మణులు ఎవరు అన్నది ఏమీ తెలియదు. ఎవరి మాలనైతే స్మరిస్తారో, వారు గురించి ఏమీ అర్థం చేసుకోరు. ఏదో అలా రామా-రామా అంటూ మాలను తిప్పుతూ ఉంటారు. రామా-రామా అని అనడంతో సర్వమూ రాముడేనని భావిస్తారు. సర్వవ్యాపి విషయము యొక్క అంధకారం దీని నుండే వెలువడింది. మాల అర్థమే వారికి తెలియదు. కొందరు 100 సార్లు మాలను తిప్పమని చెప్తారు, కొందరు ఇన్ని సార్లు తిప్పమని చెప్తారు. తండ్రి అయితే అనుభవజ్ఞులు కదా. 12 మందిని గురువులుగా చేసుకున్నారు, 12 మంది అనుభవాలనూ తీసుకున్నారు. తమ గురువు ఉంటూ కూడా, ఇంకా అనుభవాలు లభించగలవని ఇతరుల వద్దకు వెళ్ళేవారు కూడా ఎందరో ఉంటారు. మాల మొదలైనవి తిప్పుతారు. అది పూర్తి అంధశ్రద్ధ. మాలను పూర్తి చేసి పుష్పానికి నమస్కారం చేస్తారు. శివబాబా పుష్పము కదా. అనన్యులైన పిల్లలైన మీరే మాలలోని మణులుగా అవుతారు. మళ్ళీ మీ స్మరణ జరుగుతుంది. వారికేమీ తెలియదు. వారైతే కొందరు రామ అంటారు, కొందరు శ్రీకృష్ణుడిని తలుచుకుంటారు, అర్థమేమీ లేదు. శ్రీకృష్ణ శరణం అని అనేస్తారు. నిజానికి అతనైతే సత్యయుగ యువరాజు, అతని శరణును ఎలా తీసుకుంటారు. శరణు అనేది తండ్రి నుండి తీసుకోవడం జరుగుతుంది. మీరే పూజ్యులుగా ఉంటారు, మళ్ళీ పూజారులుగా అవుతారు. 84 జన్మలు తీసుకొని పతితులుగా అయ్యారు కావున మీరు శివబాబాతో అంటారు - ఓ పుష్పమా, మమ్మల్ని కూడా మీ సమానంగా తయారుచేయండి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ రకమైన కోరికనూ పెట్టుకోకూడదు. ఆసక్తిని సమాప్తం చేయాలి. బాబా ఏది తినిపిస్తే అది... అడగడం కన్నా మరణించడం మేలు అని మీకు డైరెక్షన్ ఉంది.

2. తండ్రి నుండి సెర్చ్ లైట్ ను తీసుకునేందుకు ఒక్క తండ్రి పట్ల సత్యమైన ప్రేమను ఉంచాలి. బుద్ధిలో ఏమని నషా ఉండాలంటే - మేము పిల్లలము, వారు తండ్రి, వారు ఇచ్చే సెర్చ్ లైట్ తో మేము తమోప్రధానము నుండి సతోప్రధానముగా అవ్వాలి.

వరదానము:- దయా భావన ద్వారా నిమిత్త భావముతో సేవ చేసే సర్వ మోహాముక్త భవ

వర్తమాన సమయములో ఆత్మలందరూ అలసిపోయి నిరాశకు గురి అయ్యి దయను కోరుకుంటున్నారు, కావున దాతా పిల్లలైన మీరు మీ సోదరీ-సోదరుల పట్ల దయార్ద్ర హృదయులుగా అవ్వండి. ఎవరు ఎంత చెడ్డవారైనా కానీ, వారి పట్ల కూడా దయా భావన ఉన్నట్లయితే ఇక ఎప్పుడూ కూడా ద్వేషము, ఈర్ష్య లేక క్రోధము యొక్క భావన రాదు. దయా భావన సహజంగానే నిమిత్త భావాన్ని ఇమర్జ్ చేస్తుంది. మోహముతో కూడిన దయ ఉండకూడదు, సత్యమైన దయ మోహాముక్తులుగా చేస్తుంది ఎందుకంటే అందులో దేహభానము ఉండదు.

స్లోగన్:- ఇతరులకు సహయోగాన్ని ఇవ్వటమే స్వయము యొక్క ఖాతాను జమ చేసుకోవటము.